# మరోసారి ఆశీర్వదించండి



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

- మరింత అభివృద్ధి చేస్తా
- ఏడాదిలో మానేరు రివర్ ఫ్రంట్ పూర్తి
- మంత్రి గంగుల కమలాకర్
- ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం

కార్పొరేషన్, అక్టోబర్ 30: కరీంనగర్ నుంచి ప్రజలు ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పరుగులు పెట్టించి అద్భుతమైన నగరాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో సాగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సోమవారం నగరంలోని పద్మనగర్‌లో కరీంనగర్ ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి గంగుల హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పేదల, ఆటో డ్రైవర్ల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తెలంగాణను సీఎం కేసీఆర్ చేతుల్లోనే ఉంచాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీలు తమకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ వస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని సూచించారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. వారి హయాంలో సాగునీరు, కరెంటు, తాగునీటి కోసం అరిగోస పడ్డామని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు, 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, బీమా అందిస్తున్నామని తెలిపారు. ఆటో కార్మికులకు టాక్స్ లేకుండా చేశామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ ఏడాదిలో పూర్తి అవుతుందని చెప్పారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని తెలిపారు. ఇది పూర్తయితే విదేశాల నుంచి సైతం పర్యాటకులు వస్తారన్నారు. దీంతో ఆటో కార్మికులకు పని దొరుకుతుందన్నారు. ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాడెత్తేసిందన్నారు. అక్కడి ప్రజలు తెలంగాణకు వచ్చి కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేయవద్దని చెబుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ నాయకులను నమ్మితే తెలంగాణ మళ్లీ గుడ్డిదీపం కావడం ఖాయమన్నారు. ఢిల్లీ చేతుల్లో తెలంగాణను పెడితే మళ్లీ ఆంధ్రలో కలిపేసే కుట్రలు సాగుతాయన్నారు. తెలంగాణ సంపదను దోచుకునేందుకు దొంగలంతా హైదరాబాద్‌లో అడ్డాపెట్టారని విమర్శించారు. కేసీఆర్‌ను ఓడించి తెలంగాణను ఆంధ్రలో కలిపి ఈ సంపద, నీరు, బొగ్గు, కరెంటను దోచుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఒక్క తప్పు చేస్తే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మళ్లీ నీళ్లు, కరెంటు , ఉద్యోగాల కోసం పోరాటాలు చేయాల్సి వస్తుందని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలిచి, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్‌ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు రూప్‌సింగ్, కరీంనగర్ ఆటో డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మద్దెల రాజేందర్, బండారి సంపత్, రాంగోపాల్‌రెడ్డి, తిరుపతి, నాగభూషణం, అయిలేశ్, శేఖర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఆటో డ్రైవర్లు

# కలెక్టర్‌గా పమేల సత్పతి

- సీపీగా అభిషేక్ మహంతి

కరీంనగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : కరీంనగర్ కలెక్టర్‌గా పమేల సత్పతి, పోలీస్ కమిషనర్‌గా అభిషేక్ మహంతి ని నియమిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ వి ధులు నిర్వహిస్తు న్న కలెక్టర్ డాక్టర్ గోపి, సీపీ ఎల్ సుబ్బారాయుడు ను ఎన్నికల కమిషన్ ఆకస్మికంగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన సత్పతి ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అలాగే, 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన మహంతి రాచకొండ ట్రాఫిక్-1 డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. తక్షణమే బాధ్యతల్లో చేరాలని ఈ ఇద్దరు అధికారులను ఎన్నికల కమిషన్ ఆదేశించింది. కాగా, మంగళవారం ఉదయం వీరు కరీంనగర్ చేరుకుని బాధ్యతలు స్వీకరించే అవకాశమున్నది.



కలెక్టర్ పమేల సత్పతి



సీపీ అభిషేక్ మహంతి

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మానకొండూర్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, ప్రజాప్రతినిధులు, నాయకులు

- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు
- మానకొండూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి తరపున విస్తృత ప్రచారం

మానకొండూర్, అక్టోబర్ 30: సీఎం కేసీఆర్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని, ఇంటింటికీ అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు కోరారు. సోమవారం మానకొండూర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి పల్లెమీద చౌరస్తా వరకు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వాణిజ్య దుకాణాలు, వ్యాపార కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్న తీరుపై అవగాహన కల్పించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఅర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, గ్రామాధ్యక్షుడు పిట్టల మధు, నాయకులు దండబోయిన శేఖర్, ఉండింటి శ్యాంసన్, కొత్తకొండ నాగయ్య, బోడ రాజశేఖర్, దుబ్బాసి అవినాష్, రామగిరి ఆంజనేయులు, పిండి సందీప్, కొమ్ము రవి, ఇస్కుల్ల ఆంజనేయులు, రాచకట్ల వెంకటస్వామి, గంజి శ్రీనివాస్, దండు రాములు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలగందులలో గంగుల సతీమణి ప్రచారం



ఎలగందులలో ఓటు అభ్యర్థిస్తున్న గంగుల సతీమణి రజిత

కొత్తపల్లి, అక్టోబర్ 30 : ఎలగందుల గ్రామంలో మంత్రి గంగుల కమలాకర్ సతీమణి గంగుల రజిత సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ పిల్లి శ్రీలతా మహేశ్, జడ్పీటీసీ పిట్టల కరుణారవీందర్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. గంగుల కమలాకర్ హయాంలో కరీంనగర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఇక్కడ సర్పంచ్ ఎల్లండి షర్మిలా ప్రకాశ్, ఎంపీటీసీ మంద రమేశ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి గర్హనీయం

- ఓడిపోతామన్న అక్కసుతో ప్రతిపక్షాల దాడులు
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ కార్పొరేషన్, అక్టోబర్ 30 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ జనరంజక పాలనతో రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు దాడులకు పాల్పడడం గర్హనీయం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం అత్యంత తీవ్ర ఘటనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదని ప్రజా తీర్పే అంతిమమని స్పష్టం చేశారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాల వైఖరిని ప్రజలంతా గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న అక్కసుతోనే దాడులు తెగబడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

### దాడి అమానుషం

- మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు

కరీంనగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ) : సిద్దిపేట ఎంపీ, ప్రస్తుత దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరిగిన 14 ఏండ్లలో తీవ్ర మనస్థాపం చెందిన యువత ఆత్మహత్యలు చేసుకుని నిరసన వ్యక్తం చేశారే తప్ప ఇలాంటి హత్యాయత్నాలకు, అరాచకాలకు పాల్పడలేదని గుర్తు చేశారు. ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ సాధించారే తప్ప యువతను రెచ్చగొట్ట లేదన్నారు. తెలంగాణ కోసం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు అనేక సార్లు పదవులను త్యాగం చేసిన చరిత్ర ఉందనానరు. అధికారం కోసం కాంగ్రెస్ అరాచకాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ తిరిగి కోలుకోని విధంగా ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# బీఆర్‌ఎస్ లోకి కురుమ కులస్తులు



పార్టీలో చేరిన పర్లపల్లి కురుమ సంఘ నాయకులతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, అక్టోబర్ 30: పర్లపల్లి గ్రామంలోని కురుమ సంఘం కులస్తులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే రసమయి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమయ్యే పార్టీలో చేరామని, ఈ ఎన్నికల్లో ఆయన గెలుపునకు మద్దతు ఇస్తామని కురుమ సంఘం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు తాటిపల్లి చంద్రమౌళి, ముప్పిడి హర్షవర్ధన్ రెడ్డి, సుద్దాల రాజేశ్, కురుమ సంఘం నాయకులు చెంచు అంజయ్య, రావ రాజు, కొమురయ్య, మల్లయ్య, సుధాకర్, రాజయ్య పాల్గొన్నారు.